# భారత ప్రభుత్వం మరియు ఇతరులు.

వర్సెస్

శ్రీమతి దర్శ్నా దేవి

జనవరి 22, 1996

[K.రామస్వామి మరియు G.B.పట్టనాయిక్, న్యాయమూర్తులు.]

న్యాయస్థానం యొక్క స్వతస్సిద్ధాధికారాలు:

అప్పీళ్లు పరిష్కరించబడ్డాయి – దానిద్వారా పునర్విమర్శ (రివ్యూ) పిటిషన్లు కొట్టివేయబడ్డాయి – ఉత్తర్వు యొక్క వివరణ మరియు సవరణ కోసం ధరకాస్తు దాఖలు చేయబడింది – సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం పునర్విమర్శ(రివ్యూ) ద్వారా పరిష్కారం ఇప్పటికే పొందినందున స్వతస్సిద్ధాధికారాల (ఇన్హెరెంట్ పవర్స్)ను మరింత వివరణ లేదా సవరణ కోసం మళ్లీ ఉపయోగించలేము – లేనియెడల అది ఎటువంటి బాధ్యత లేకుండా చట్ట ప్రక్రియ యొక్క దురుపయోగము అవుతుంది.

సివిల్ అప్పీల్లెట్ అధికార పరిధి: సివిల్ అప్పీల్ నెంబర్లు:3450-3520/1995 లోని I.A. నెంబర్లు.

1985 సంవత్సరం నందు L.P.A. నెంబర్లు 428, 161-73, 362-65, 412-18, 429/85, 431, 434, 443-444/84, 445/85, 446/84, 16-23, 141/85, 143-45/85, 147, 148-160/85, 116/84, 146/85, 174-80, 181/85, 141 యందు పంజాబ్ మరియు హర్యానా హైకోర్టు యొక్క తేదీ 12.12.91 నాడు ఇచ్చిన తీర్పు మరియు ఉత్తర్వు నుండి.

S.N.గోస్వామి, అశోక్ K.శ్రీవాస్తవ, శ్రీమతి అనిల్ కటియార్, Ms.సుష్మ సూరి, S.M.సరిన్ మరియు P.N.పూరి, అప్పీలుదారుల తరపున.

H.N.సాల్వే, N.D.గార్గ్, C.I.జైన్, అనిల్ గుప్తా, రాజీవ్ K.రార్గ్ మరియు A.D.N.రావు, ప్రతివాది తరపున.

కోర్టు యొక్క ఈ క్రింది ఉత్తర్వు జారీ చేయబడింది:

ఈ న్యాయస్థానం మార్చి 2, 1995 నాటి ఉత్తర్వు ద్వారా ఈ న్యాయస్థానం నిర్దేశించిన మునుపటి చట్టం ద్వారా అప్పీలును పరిష్కరించింది. ఈ అప్పీళ్లలో పునర్విమర్శ (రివ్యూ) పిటిషన్లు దాఖలు చేయబడ్డాయి మరియు అవి మే 10, 1995 న కొట్టివేయబడ్డాయి. ఇప్పుడు న్యాయవాదిని మార్చిన తరువాత, వివరణ మరియు ఉత్తర్వు యొక్క సవరణ కోసం ఈ దరఖాస్తులు దాఖలు చేయబడ్డాయి.

CA.నెం.3450/95 లోని I.A. నెం.

చట్టంలోని ఏ నిబంధనల ప్రకారం ఈ దరఖాస్తులు నిర్వహించబడతాయని ఈ కోర్టు న్యాయవాదిని అడిగినప్పుడు, ఈ దరఖాస్తును ఆమోదించగల ఏ నిబంధనను కూడా న్యాయవాది మా దృష్టికి తీసుకురాలేకపోయాడు. న్యాయస్థానం తన స్వతస్సిద్ధాధికారాలలో దీనిని చేయగలదని న్యాయవాది పేర్కొన్నారు. ఇతర నివారణ అందుబాటులో లేనప్పుడు ఉత్తర్వులను సరిచేయడానికి మాత్రమే స్వతస్సిద్ధాధికారం ఉద్దేశించబడింది. ఈ కోర్టు నిబంధనల ప్రకారం పునర్విమర్శ (రివ్యూ) ద్వారా పరిష్కారం అందించబడింది మరియు ఉపయోగించబడింది కాబట్టి, మరింత వివరణ లేదా సవరణ కోసం స్వతస్సిద్ధాధికారాలను మళ్లీ ఉపయోగించలేము. ఇది ఎటువంటి బాధ్యత లేకుండా చట్ట ప్రక్రియ యొక్క స్పష్టమైన దుర్వినియోగం అవుతుంది.

తదనుగుణంగా I.A. కొట్టివేయబడినది.

సివిల్ అప్పీల్ నెంబర్లు.3451-3520/1995 లోని I.A. నెంబర్లు.

ఈ కోర్టు ఆదేశాలకు అనుగుణంగా డిక్రీని రూపొందించకపోతే, ఆ డిక్రీని చట్టం ప్రకారం సరిదిద్దడానికి పిటిషనర్లకు పరిష్కారం ఉంటుంది. తదనుగుణంగా I.A.S.లు పరిష్కరించబడినాయి.

I.A.S. పరిష్కరించబడినది.

అనువదించినవారు ARK.

అనువదించిన పేజీల సంఖ్య – 2.